**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.09-02-2018.**

# <u>వరకట్నం వేధింపుల కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో 2014వ సంవత్సరంలో **క్రైం.నెం.422/2014 సెక్షన్ 498 (ఏ), 304 (బి) ఐ.పి.సి 3 మరియు 4 డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్** కేసులో నిందితుడైన విజయవాడ, కండ్రిక, జర్నలిస్ట్ కాలనీకి చెందిన పలగాని శివనాగమల్లేశ్వర రావు (30)కు ఈ రోజు అనగా ది.09.02.2018న మహిళా సెషన్స్ జడ్జి గారు నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, పాతపాడు గ్రామానికి చెందిన పలగాని మాధవీ అను ఆమెకు 2010వ సంవత్సరం పలగాని శివనాగమల్లేశ్వర రావుతో పెద్దల సమక్షంలో వివాహం జరిగగా, పెళ్ళికి పసుపు కుంకుమ క్రింద రూ.2 లక్షల నగరు 15 కాసుల బంగారం మరియు 10 సెంట్ల స్థలం ఇవ్వడం జరిగింది. పెళ్ళి అయిన కొంత కాలం నిందితుడు అయిన శివనాగమల్లేశ్వర రావు బాగానే చూచు కున్నాడు వారిద్దరకి ఒక పాప సంతానం కలిగింది ప్రస్తుతం మాధవీ 9 నెలల గర్భవతి. నిందితుడు కొత కాలం నుండి పనికి వెళ్ళ కుండా ఇంటి దగ్గరే ఉంటూ పసుపు కుంకుమ క్రింద ఇచ్చిన 10 సెంట్ల స్థలమును తన పేర పెట్టమని తనకు పుట్టిన పిల్ల తనకు పుట్టలేదని మరియు ఆమెకు ప్రస్తుతం వచ్చిన గర్భం తనద్వారా రాలేదని శారీరకంగా మానసికంగా వేధించడం చేయగా అధి బరించలేక భాదితురాలు అయిన పలగాని మాధవీ ది.09.10.2014వ తేది ముద్దాయి ఇంటిలో ఉరివేసుకుని మరణించడం జరిగింది. ఈ క్రమంలో మృతుని తల్లి అయిన మరీదు వైదేహి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీమతి లావణ్య లక్ష్మీ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన పలగాని శివనాగమల్లేశ్వర రావు (30) పై కేసు నిరూపించ బడటంతో ఈ కేసులో అతనపు పబ్లిక్ ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 15 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, మహిళా సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు ఈ రోజు అనగా ది.09.02.2018న నిందితునకు 7 సం॥ జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధించడం జరిగింది.

---xx---